# విజయం

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు :

అక్షర సమరానికి నాంది..

బుధవారం /జూలై 19 / 2023

https://vijayamdaily.com




# కరెంట్ కష్టాలకు కారణమే కాంగ్రెస్

➤ వివరాలు 02లో..

- అసమర్థ, దుష్టపాలన వల్ల అరిగోసపడ్డ రైతులు
- కరెంటుపై రేవంత్ కూతలు మానుకోవాలి
- ఉచితం విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలు అవగాహనారాహిత్యం
- వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దే
- కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం
- కరెంటు కష్టాలు, కోతలతో, పవర్ హాలీడేలతో తల్లడిల్లినం.
- సిఎం కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారు..తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ ఎస్ దే!
- రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరి పై మంత్రి పువ్వాడ ఫైర్



ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్! అసమర్థ, దుష్టపాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు.. అయినా బుద్ధిరాలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా రైతుల పట్ల, వ్యవసాయం పట్ల నిస్సిగ్గుగా చేస్తున్న కూతలను రైతులు తిప్పికొట్టాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తొలుత రఘునాధపాలెం మండలం వివి పాలెం గ్రామంలో ప్రాథమిక పరపతి సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల గోడౌన్, షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం రైతు సభలో మాట్లాడారు.. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలని, ఒక గంట కరెంటుతో ఒక ఎకరం పారించవచ్చని, వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మూర?ంగా వ్యవహరిస్తు, తప్పుడు ప్రచారాలకు తెరలేపింది అన్నారు.

## నగరాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- నగర సుందరీకరణకు రూ.కోట్ల నిధులు మంజూరు చేశాం
- రూ.2.60కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ
- ఎస్డీఎఫ్ నుంచి రూ.2 కోట్లు.. సుడా నుంచి రూ.60 లక్షలతో పనులు ➤ వివరాలు 02లో..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరాభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించి విడుదల చేసిందని, తద్వారా ఖమ్మం నగరం సుందరీకరణ జరిగిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో ఎస్డీఎఫ్,సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర



## శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొండి

- ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలి
- విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి ➤ వివరాలు 02లో..
- అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, జూలై 18(విజయం న్యూస్):

శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ

## రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందే..!

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆందోళన
- గతంలో విలువైన భూముల త్యాగం
- మళ్లీ ఇక కుదరదు
- ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవాల్సిందే..!
- ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ బీజీ రైల్వే లైన్ పై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు , దక్షిణ మధ్య రైల్వే జీఎంకు ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ

➤ వివరాలు 07లో..



## ఖబర్దార్.. కేటీఆర్

- ఒళ్ళు దగ్గర పెట్టుకోని మాట్లాడు
- రాహుల్‌ని విమర్శించే స్థాయా నీది
- దేశానికి అన్నం పెట్టిన కల్చర్ కాంగ్రెస్ ది
- సోనియా తెలంగాణ ఇచ్చి ఉండకపోతే నీ పరిస్థితి ఎంటి
- కేటీఆర్‌పై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఫైర్
- రైతుకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ ది
- జిల్లా,నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్

➤ వివరాలు 02లో..

# ఖబర్దార్.. కేటీఆర్




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి అర్హత నీకు లేదని మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మంత్రి కేటీఆర్ పై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ పై మంత్రి కేటీఆర్ ఆరోపణలు సిగ్గు చేటని విమర్శించారు. కేటీఆర్ మాటలు వింటుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉంది అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఒక దిక్సూచి అని కష్ట కాలంలో దేశానికి అన్నం పెట్టిన చరిత్ర కలిగిన కుటుంబ వ్యక్తిపై ఆరోపణలు చేయడం నీచ సంస్కృతి నిదర్శనం అని ధ్వజమెత్తారు. అమెరికా క్లబ్, పబ్,ఢిల్లీ లిక్కర్ స్కాం కల్చర్ మీ కుటుంబానిది అని ఆరోపించారు.ఎవరి ప్రభుత్వంలో రైతుకు మంచి జరిగిందో రైతులకు తెలుసు ఇప్పుడు బీఆర్ఎస్లో ఉన్న నాయకులకూ తెలుసని అని అన్నారు. చేయని పని చేస్తున్నామని చెప్పుకోవడం బీఆర్ఎస్ కు కేసీఆర్ కుటుంబానికి వెన్నెతో పెట్టిన విద్య అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని తప్పుడు ఆరోపణలతో ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతుకు చేస్తున్న అన్యాయాలపై, తప్పుడు వాగ్దానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అందులో భాగంగా టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు అన్ని నియోజకవర్గ మండల కేంద్రాలలో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. వరి వేసిన వాళ్ళకి ఉరి తప్పదని, మద్దతు ధర అడిగిన రైతుకు బేడీలు వేసిన నీచ సంస్కృతి బిఆర్ఎస్ పార్టీది అని స్పష్టం చేశారు. అరకొర రైతుబంధుతో, రైతు చనిపోయాక వచ్చే రైతు బీమా తో వ్యవసాయానికి వచ్చే అన్ని రాయితీలు, భోనస్ లు, వసతులను ఎగ్గోడుతున్నారని అన్నారు. ధరణి పేరుతో రాత్రికి రాత్రే భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లు చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటుంది కేటిఆర్ కుటుంబం కాదా అని అన్నారు. కేటిఆర్ హరీష్ రావు కు ఓటమి బయం పట్టుకుందని ఇప్పటి నుండే విమర్శించడం నేర్చుకుంటున్నారని హితవు పలికారు. రైతు వేదికలు పార్టీ కార్యక్రమాలకు వాడుకోవాలని చూస్తున్నారని అదే రైతు వేదికల దగ్గర రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అక్కడకు ఏ బీర్ఎస్ నేత వచ్చినా ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. అధికారులు ప్రభుత్వానికి ఏజెంట్లల వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకుల ఆస్తి పాస్తులపై వారి కన్ను పడిందని ఆరోపించారు. రాబోయోది రైతు ప్రభుత్వం అని రైతు డిక్లరేషన్ అమలు చేసుకోవడం కాయమని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరబద్రం,వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్,రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,నాయకులు మారం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి..

ప్రజలను అయోమయానికి గురిచేస్తు, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని, వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్ ది కాదా అని ప్రశ్నించారు.! అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్ ది కదా.. ఈ రోజు ఈ లోపాలకు కారణం, రైతులు కాంగ్రెస్ పాలనలో అరిగోస పడలేదా చెప్పాలన్నారు.. నాడు సాగునీరు అందక, ప్రాజెక్టులు లేక, భూ గర్భ జలాలు అడుగంటి, తాగునీటికి కూడా తల్లడిల్లారని, కరెంటు కష్టాలు, కోతలతో, పవర్ హాలీడేలతో తల్లడిల్లిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, స్టాటర్లు, ఎండిపోయిన పైర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఎరువులు, విత్తనాల కొరత, నకిలీలు, సాగునీరు లేక, కరెంట్ రాక అంతా ఆగమాగం ఉండేదన్నారు. రైతులు అత్మహత్యలు చేసుకునే దుర్మార్గ పాలన అనాడు కొనసాగిందని, ఎండాకాలంలో గ్రామాలకు రావాలంటేనే ప్రజాప్రతినిధులు భయపడేవారు అని ఆనాటి పరిస్థితులను మంత్రి రైతులకు వివరించారు.అందుకే 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడారని, ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని, అవగాహన లేని నాయకత్వం, ప్రజలను అయోమయానికి గురి చేసే విధంగా చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే, ఆ పార్టీ పని అయిపోయిందని తేలిపోతున్నదని వివరించారు. సిఎం కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారని, ఇదే దశలో సీఎం కెసిఆర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కాళేశ్వరం వంటి ప్రపంచంలోనే అతి గొప్ప ప్రాజెక్టులు కట్టి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదని, కోతలు లేని, నాణ్యమైన విద్యుత్ నిరాటంకంగా వస్తున్నదని, దీంతో పంటలుబాగా పండి, రైతులు సంతోషంగా ఉన్నారని, రైతుల పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో భూముల విలువలు పెరిగి రైతుల ఆత్మగౌరవం పెరిగిందని, భూముల విలువలు పెరిగాయని, అమ్మేవారే లేకుండా పోయారని, అలాగే రైతుల ఆత్మగౌరవం పెరిగిందని కొనాలన్నా ఎకరం కోట్లల్లో, గజాలు లక్షల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు.. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై మండి పడ్డారు. తీవ్రంగా విమర్శించారు. తమ అనుభవాలను పంచుకున్నారు. కేవలం 3 గంటల పాటు కరెంటు చాలు అనడం అవగాహన రాహిత్యం అన్నారు. ఒక గంటలో ఒక ఎకరం పారడం కూడా సాధ్యంకాదన్నారు.



# నగరాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం నగరంలో ఎన్నడూ విధంగా ప్రతి డివిజన్ లో ప్రజలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామని, కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ గారి ప్రకటించిన ఎస్డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ. 50 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 32 కిలోమీటర్ల మేర సీసీ కాల్వలు నిర్మిస్తున్నామని వివరించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ. 2కోట్లతో సీసీ డ్రెయిన్లకు శంకుస్థాపన, సుడా నిధులు రూ. 60లక్షలతో సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు గాను మొత్తం రూ. 2. 60కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. నగరంలోని 12వ డివిజన్ వరదయ్య నగర్-1లో ఎస్డీఎఫ్ నిధులతో రూ. 90లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ దంసలాపురంలో ఎస్డీఎఫ్ నిధులు రూ. 1. 10 కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్డులో సుడా నిధులు రూ. 20 లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభోత్సవం చేశారు. 44వ డివిజన్ బస్ డిపో రోడ్ లో సుడా నిధులు రూ. 20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభోత్సవం చేశారు. 7వ డివిజన్ ఖనాపురం ప్రభుత్వ పాఠశాల వద్ద సుడా నిధులు రూ. 20లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డిఈ లు స్వరూపరాణి, నవ్య జ్యోతి, రంగా రావు, ఏఎంసీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు చిరుమామిళ్ళ లక్ష్మి నాగేశ్వర రావు, మేడారపు వెంకటేశ్వర్లు, మక్బూల్, పాలెపు విజయ, నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, బ్రహ్మ రెడ్డి, సత్యాల మధు, అంజిరెడ్డి, బిక్షం, లింగనబోయిన లక్ష్మణ, హనుమాన్ తదితరులు ఉన్నారు.

# శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, అందరూ బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్ ను ఉపయోగించే విధంగా చూడాలని ఆయన తెలిపారు. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్ లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. అనాధలు, ఒంటరి, కూలీ కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్దుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ పై, బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్-2023 పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఎస్డీసి దశరథం, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వృత్తలాధికారి కాగితోజు శివప్రసాద్**

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 18(విజయం న్యూస్):**

గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న తుఫానుకు, మరో నాలుగు రోజుల పాటు పెరగనున్న భారీ వర్షాలకు వరదలు సంభవించే ప్రమాదం ఉందని ప్రజలు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం సిఐ కాగితోజు శివప్రసాద్ తెలిపారు.భారీ వర్షాలు, వరదల నుండి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలని మంగళవారం పత్రికా ముఖంగా ప్రజలకు సూచించారు.

### తీసుకోవాలిసిన జాగ్రత్తలు

- భారీగా వర్షం కురుస్తున్నప్పుడు ప్రజలు ఇంటి వద్దనే ఉండాలి.
- కారులో ప్రయాణిస్తున్న వేళ రహదారి వరద నీటితో నిండి ఉన్నప్పుడు ప్రయాణం అనుకూలించేవరకు – ఆగి,కారు ప్రమాద సంకేతాలను ఆన్ చేసి ఉంచాలి.
- గృహంలో విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించకుండా బ్యాటరీతో పనిచేసే టార్చిలైట్లను వాడాలి.
- ఎమర్జెన్సీ లైట్లు, చరవాణిలు,ఇన్వర్టర్లు చార్జింగ్ చేసుకోవాలి.
- అవసరమైన విద్యుత్ ఉపకరణాలు మాత్రమే వినియోగించాలి.
- ఎక్కడికైనా వెళితే స్నేహితులు,కుటుంబ సభ్యులకు తెలియజేయాలి.
- ఎమర్జెన్సీ కిట్‌ను వెంట తీసుకువెళ్లాలి.
- చిన్నపిల్లలకు,పెద్దలకు కావలసిన మందులు, ప్రత్యేక ఆహారాన్ని నిలువ చేసుకోవాలి.
- వరద భద్రత చర్యల గురించి స్థానిక అధికారుల సూచనలు తెలుసుకోవాలి.
- విద్య సంబంధిత పత్రాలను డిజిటల్ రూపంలో స్కాన్ చేసుకొని వాటర్ ప్రూఫ్ పౌచ్‌లో భద్రపరుచుకోవాలి.
- పుకార్ల ద్వారా వచ్చిన తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు.
- విద్యుత్ స్తంభాల నుండి వదులుగా వేలాడుతున్న తీగలను,నేలపై పడివున్న తీగలను ముట్టుకోవడం, దాటడం చేయరాదు.
- ప్రవహించే గోదావరి,వాగుల నుండి నడవద్దు. వేగంగా కదిలే నీరు పాదాలను పడగొడుతుంది.
- గోదావరి నది, వాగుల్లో చేపలు పట్టడానికి,ఈత కొట్టడానికి వెళ్లరాదు.
- వరద నీరు ప్రవహించే రహదారుల్లో నడవవద్దు.
- చెట్ల కింద కారు,ద్విచక్ర వాహనాలను నిలిపి నిలబడవద్దు.
- వరదలు ఉన్న ప్రాంతం గుండా వాహనాలను నడపవద్దు.
- అరమీటరు లోతు కలిగిన వరదనీరు కారును దూరంగా నెట్టివేస్తుంది.
- వరదనీటిలో డ్రైవింగ్ చేయడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుంది.
- పర్యాటకులు అనుమతులు లేని నీటి జలపాతాలను,నీటి వనరులను,వాగులను, సందర్శించ రాదని తెలియజేశారు.

# పనితీ రాజమ్మకి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**(వైరా-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనితి శ్రీనివాసరావు మాతృమూర్తి పనితీ రాజమ్మ అకాల మరణం చెందారని తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి రాజమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలతో ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, పోదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బత్తుల శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి, పువ్వాళ్ళ రాము, తెళ్ళురి వీరయ్య, బ్రహ్మరాసి హనుమంతరావు, మాడపాటి కిషోర్, ముత్యాల కోటేశ్వరరావు, ధరవత్ శంకర్ నాయక్, తదితరులు నివాళులు అర్పించారు.

## చిన్నరామిరెడ్డి జ్ఞాపకార్థంతో జీపి కార్మికులకు అన్నదానం

**తల్లాడ జులై 18 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన స్వర్గీయ వేమిరెడ్డి చిన్న రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు మంగళవారం సమ్మె చేస్తున్న తల్లాడ గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు వేమిరెడ్డి నరసింహారెడ్డి, వేమిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని, దీంతో వారికి తమ తండ్రి పేరు మీద అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. న్యాయమైన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.





## చేయూత ఫౌండేషన్‌కు చేయూత

**ములుగు/నూరుగురు వెంకటాపురం/జూలై 18(విజయం న్యూస్):-**

చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ 8000 రూపాయల చెక్కును మహిళా కమిటీ సభ్యులు, సేవా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్ కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ అధ్యక్షురాలు పెనుబల్లి మాధురి మాట్లాడుతూ.. గర్భిణీలకు ప్రసవ వేళ చేయూత సంస్థ అండగా నిలవటం అభినందనీయం అన్నారు. అవసరమైన వారికి చికిత్స సమయంలో రక్తాన్ని అందించి ప్రమాదం నుండి బయటపడేలా సంస్థ సేవలు ఉన్నాయన్నారు. ఇలాంటి మరెన్నో సేవలను ఎల్లప్పుడు ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షురాలు అట్టం సుభద్ర, ట్రెజరర్ వెల్పూరి రజత, కార్యదర్శి బట్టు పుష్పలత, ఉపాధ్యక్షురాలు గుర్రం సాయిని, రజిత, అనూష తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు, పుస్తకాలు, పెన్నులు అందజేత

**ఏన్కూరు. జూలై 18 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని కాలనీ నాచారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాచారం గ్రామానికి చెందిన గాదే శేషయ్య రూ.3వేల రూపాయల విలువ గలరాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను మంగళవారం అందజేశారు. గత పది సంవత్సరాల నుంచి గాదే శేషయ్య విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతా రాజు, నాగేశ్వరరావు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## బురద రోడ్డుతో ఇక్కట్లు

**ఏన్కూరు జులై 18(విజయం న్యూస్)**

మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో బురద రోడ్డుతో బజారు వాసులు అవస్థలు పడుతున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు బాగుపడుతున్న తమ బజారు రోడ్డుమాత్రం బాగుపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని బండారు నరసింహారావు ఇంటి దగ్గర నుంచి అల్లాడి వెంకటేశ్వర్లు ఇంటి వరకు రోడ్డు బురదమయంగా మారి నడిచేందుకు కూడా వీలు లేకుండాపోయింది.ఈ సమస్యను ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎంపీడీవోకు వినతి పత్రం ఇవ్వగా సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చారు. సీసీ రోడ్డు మంజూరు చేయాలని బజారు వాసులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమతోనే రాష్టానికి జాతీయస్థాయి అవార్డులు..

**కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట ప్రభుత్వాలు మీ న్యాయ పోరాటంలో...మేము భాగస్వాములు అవుతాం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేసిన శ్రమతోనే గ్రామాలలో హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామాలు, గ్రామాల పరిశుభ్రత, చెత్త సేకరణ, ఇలా ఎన్నో రకాల పారిశుద్ధ పనులను గ్రామపంచాయతీ సిబ్బందితో చేయించుకుని గ్రామాలను పరిశుభ్రంగా, సుందరంగా తాయారు చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగానే జాతీయస్థాయిలో తెలంగాణ రాష్టానికి జాతీయ పురస్కారాలు వచ్చాయని, రాష్టానికి జాతీయస్థాయిలో గుర్తింపులు తీసుకొచ్చినటువంటి గ్రామపంచాయతీ సిబ్బంది తమ హక్కుల కోసం 13 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇటు వైపు కూడా తొంగు చూడకపోవటం చాలా దురదృష్టకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందితో చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే న్యాయబద్ధమైన తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది పోరాటానికి సిపిఎం రాష్ట్ర పార్టీ కూడా సంపూర్ణ మద్దతు



ప్రకటిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతునేని సుదర్శన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది దీక్షలు చేస్తున్న టెంటు దగ్గరకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బందితో శ్రమ చేయించుకొని వారి శ్రమను గుర్తించకుండా వాళ్ళ హక్కులను కాలరాస్తూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ,ముఖ్యంగా కార్మికులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని ఇలాంటి కార్మికుల పొట్టలు కొట్టి ప్రభుత్వాలు సాధించేది ఏమిటని ప్రశ్నించారు. అలాగే గ్రామాలను సుందరంగా తీర్చిదిద్ది జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినటువంటి గ్రామపంచాయతీ శ్రామికులను ఇలా రోడ్డున పడేసి నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఏ మాత్రం మంచిది కాదని ఇలానే కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గ్రామ పంచాయతీ కార్మికులకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం 13 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం తరపున కార్మిక మంత్రి గాని, ముఖ్యమంత్రి, గాని వారితో చర్చలు జరిపి, గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక పరిష్కార మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న తమ న్యాయమైన పోరాటానికి సమ్మెకు పరిష్కార మార్గాన్ని చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఒక లేఖ రాశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించకుంటే సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు చేస్తున్న పోరాటంలో సిపిఎం భాగస్వామ్యం అవుతావని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ... కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, కార్మికుల కష్టాన్ని పన్ను రూపంలో ఈ ప్రభుత్వంలో దోచుకుని కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడిదారి వర్గాలకు, వేల కోట్ల రూపాయలను రుణాలు ఇచ్చి, కార్పొరేట్ దోపిడి దారులకు మాఫీ చేసి వారికి లాభాలు చేకూర్తున్నాయని, కనీస అవసరాల కోసం తమ న్యాయమైన సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న కార్మికులను పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు కర్ణ బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షుడు అశోక్ ,ఉపాధ్యక్షులు రమేష్, కన్వీనర్ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే వీరయ్యపై ఠాణాలో ఫిర్యాదు

**ములుగు/నూగురు వెంకటాపురం/జూలై 18(విజయం న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గంప రాంబాబు భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్యపై వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ముందుగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై భద్రాచలం ఠాణాలో పోలీసులకు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రాంతీయ భేదాలు మరచి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. నాలుగున్నర ఏండ్లుగా ప్రజలను మభ్య పెట్టారని మండిపడ్డారు. కళ్యాణ లక్ష్మి, రైతుబంధు చెక్కులను, బతుకమ్మ చీరల పంపిణీ సమయంలో కనిపించడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మండలంలో దళిత బంధు పేరుతో కాంగ్రెస్ నాయకులు లక్షల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలకు అక్రమ వసూళ్లు చేసిన ఎమ్మెల్యే అనుచరులపై, ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే అంశాన్ని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిపై చేసిన ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాయం రమణ, సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పూనెం శ్రీదేవి, సర్పంచులు చిడెం యామిలి,పూజారి ఆదిలక్ష్మి, కుంజ గంగ, సోడి రాధ, సొర్లం సమ్మయ్య, ఎంపీటీసీ సున్నం సాంబశివరావు, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షులు గాంధర్ల నాగేశ్వరరావు, నాయకులు మంచర్ల బిక్షపతి, పూసల మల్లక్క, మద్దుకూరి ప్రసాద్, ఎల్లారావు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ కేంద్రాల సందర్శన చేయండి

- **మౌళిక సదుపాయాలు, భద్రాత చర్యల గురించి నివేదకలను ఇవ్వండి**
- **అధికారులతో కలెక్టర్, సీపీ**

**ఖమ్మం, జూలై 18(విజయం న్యూస్):**

ప్రతి పోలింగ్ కేంద్రాల సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, చేపట్టాల్సిన భద్రతా చర్యల గురించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళ వారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి ఇఆర్ఓలు, ఏఇఆ ర్ఓలు, ఎస్డిపీవో లు, ఎస్హెచ్ఓ లతో జిల్లా ఎన్నికల కార్యాచరణ, జిల్లా బందోబస్తు కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికి 1439 పోలింగ్ కేంద్రాలు, 718 లోకేషన్లలో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పిమ్మట ఈ సంఖ్య పెరగవచ్చని ఆయన తెలిపారు. తహాశీల్దార్లు, ఎస్హెచ్ఓలు పోలింగ్ కేంద్రాల వారిగా సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, భద్రత, వల్నరబుల్ తదితర అంశాలపై పరిశీలన చేయాలన్నారు. 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను ఒక సెక్టార్‌గా విభజించి, సెక్టార్ అధికారిని నియమించనున్నట్లు ఆయన తెలిపారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇవిఎం లలో 10 శాతం శిక్షణా, అవగాహన కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు, ఇట్టి ఇవిఎం లను నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి ఇవిఎంల భద్రతకు నియోజకవర్గాల్లో గోడౌన్ ఎంపిక చేయాలని, గోడౌన్‌కు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. మొబైల్ డిమాన్స్ట్రేషన్ వాహనాలు నియోజకవర్గానికి 2 వస్తాయని, వీటికి గ్రామ గ్రామాన తిరిగి ఓటర్లలో ఓటింగ్ పై అవగాహన కు షెడ్యూల్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అవగాహన



కార్యక్రమాలు జూలై 20 నుండి ప్రారంభమై, ఎన్నికల నోటిఫికేషన్ వరకు కొనసాగుతాయని కలెక్టర్ అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, ర్యాంప్, టాయిలెట్, ప్రహారీ ఉండేట్లు చూడాలని, చేపట్టాల్సిన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల దగ్గర చెక్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఎస్ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల లోకేషన్లు తెలపాలని ఆయన అన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, గతం కంటే పోలింగ్ కేంద్రాలు, ప్రదేశాలు, రూట్లు పెరిగినట్లు, పెరిగిన కేంద్రాల ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పోలీస్ అధికారులు క్షేత్ర పరిశీలన చేసి స్పష్టత కు రావాలన్నారు. జులై నెలాఖరు కల్లా గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత నిచ్చి, ప్రమాణాల ప్రకారం గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల న్నారు. గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని ఆయన అన్నారు. పోలిం గ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు ఇండ్ల యజమానుల వివరాలు తీసుకోవాలని, పోలిం గ్ రోజున ఎలాంటి ప్రచార కార్యక్రమం చేప ట్టకుండా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాకు 262 కి.మీ. మేర అంతర్ రాష్ట్ర సరిహద్దు ఉన్నట్లు, చెక్ పోస్టుల ఏర్పా టుకు కార్యాచరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, అదనపు డిసిపి ఏ.ఎస్.సి. బోస్, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, ఎస్డీసి దశరథం, ఏసీపీలు, ఎస్హెచ్ఓలు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో పోరాటాలకు స్ఫూర్తి... రైతు సంఘాల పోరాటాలు..

**భారత స్వతంత్ర పోరాటంలో రైతాంగ ఉద్యమాలే కీలకం..**

**జమీందారీ, భూస్వాముల మెడలు వంచిన రైతు సంఘం ఉద్యమాలు..**

**వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచంలో మహత్తరమైన పోరాటం...**

**రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు..**




(కూసుమంచి-విజయం న్యూస్)

భారతదేశంలో ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తినిస్తూ మరెన్నో ఉద్యమాల నిర్మాణానికి పునాదినిచ్చిన సంఘం రైతు సంఘ పోరాటాలేనని, భారతదేశ స్వతంత్ర ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన ఉద్యమం రైతు సంఘాల ఉద్యమాలుని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.మంగళవారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో బి కె ఆర్ ఫంక్షన్‌లో బోడేపూడి నగర్‌లో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా శిక్షణ తరగతులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రిన్సిపల్ గా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ..భూస్వామి, పెత్తందారుల మెడలు వంచి రైతులు తమ హక్కులను సాధించుకోవడం కోసం చేసిన మహత్తర పోరాటాలు, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడ్డాయని ఈ పోరాటాలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లోను రైతు ఉద్యమాల కీలక పాత్ర పోషించాయి. ఇలాంటి ఉద్యమాలు భారతదేశ నలుమూలలా భారతదేశ స్వతంత్రం పూర్వం, ప్రస్తుతం రైతు సంఘం ఉద్యమాలే కీలకమైనవి తెలిపారు. భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన కాలంలో ఎన్నో రకాల పన్నులను వేసి ప్రజలను, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే వారని, ఆనాటి రోజుల్లో రైతులంతా సంఘటితమై,రైతు సంఘాల నిర్మించుకొని, ఉద్యమాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని, రైతాంగ పోరాటాల స్ఫూర్తితోనే గిరిజన ఉద్యమాలు, అడవి ప్రాంతంలో పోడు భూముల పోరాటాలు, గిరిజన రైతాంగ ఉద్యమాలు నిర్వహించి భారత దేశ చరిత్రలో రైతాంగ ఉద్యమ చరిత్ర చాలా ముఖ్యమైనదని,రైతు సంఘాల ఉద్యమ స్ఫూర్తితోనే భారత దేశంలో స్వతంత్ర పోరాటాలు గ్రామ గ్రామాన వ్యాపించాయని ఈ పోరాటాలు గ్రామీణ ప్రాంతాల్లో భారత దేశ స్వతంత్ర స్ఫూర్తిని రగిలించాయని, స్వతంత్ర పోరాటంలో రైతు ఉద్యమాల కీలకంగా మారాయని, భారత దేశంలోనే కాక ప్రపంచంలోనే మహత్తరమైన పోరాటం.. వీర తెలంగాణ రైతాగ సాయుధ పోరాటం. ఈ పోరాటంలో ఎర్రజెండా నీడన ఉన్న కార్మిక, కర్షక, శ్రమ జీవులకు సుమారు 10 లక్షల ఎకరాలను భూమిని పంచిన చరిత్ర రైతు సంఘం, ,ఎర్రజెండాదే అని, సుమారు 3000 గ్రామాలకు పైగా గ్రామ స్వరాజ్యాలు స్థాపించిన చరిత్ర రైతు సంఘాల పోరాట ఫలితమే అన్నారు. గ్రామాల్లో భూ స్వామి ,జమిందార్ల ఆగడాలకు అంతులేకుండా ఎన్నో రకాల పనులను విధించి ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్న సందర్భంగా కూలి ,నాలి చేసుకునే రైతులు తమ పంటలో మూడో భాగాన్ని పెత్తందారులు తీసుకెళ్తుంటే ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో రైతులంతా సంఘటితమై ఏర్పాటు చేసుకున్న సంఘమే రైతు సంఘమానికి ఈ రైతు సంఘాలు ఏర్పాటైన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం లోనైన రైతులకు అన్యాయం జరిగిన , రైతు పక్షాన నిలబడి, రైతు హక్కుల కోసం రైతు సమస్యల కోసం నిలబడి పోరాటాలు చేసి, ప్రభుత్వాలను మెడలు వంచి తమ హక్కుల సాధించుకోవడంలో రైతు సంఘాలు ముందుంటున్నాయని, ఈ పోరాటాల ఫలితంగా ఎన్నో విజయాలు రైతులు సాధించాలని గుర్తించారు. ప్రస్తుత కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించి, కార్పొరేట్ శక్తులకు లాభాలను సమకూర్చే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చారని, ఈ నల్లా చట్టాలు ద్వారా రైతుల భూములను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి, రైతులనుంచి తమ భూములను వేరు చేసే చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు లాభం సమకూర్చే విధంగా మూడు నల్ల చట్టాలను నరేంద్ర మోడీ తీసుకొచ్చారని ,ఈ మూడు చట్టాలను వ్యతిరేకిస్తూ రైతాంగ ఉద్యమాలు నిర్మించడంలో రైతు సంఘం కీలకంగా మారిందని, ఈ రైతు సంఘాల పోరాట ఫలితంగానే మూడు నల్ల చట్టాలను నరేంద్ర మోడీ వెనక్కి తీసుకున్నాడని ఆయన అన్నారు.ఇలా ఎన్నో పోరాటాలను స్ఫూర్తినిస్తూ భారతదేశంలో సామాన్య ప్రజలను, బడుగు బలహీన వర్గాల, పీడిత ప్రజల ను ఐక్యం చేస్తూ, రైతు సంఘం భారతదేశ చరిత్రలోనే రైతాంగ ఉద్యమాలు ఎన్నో విజయాలు సాధించి, మరెన్నో ఉద్యమాలకు నేటికీ స్ఫూర్తినిస్తున్న సంఘం రైతు సంఘంమని, భారతదేశ చరిత్రలో రైతన్న ఉద్యమాలే కీలకమని తెలిపారు.. అనంతరం జరిగిన రెండో సెక్షన్ లో రైతు సంఘం నిర్మాణం అనే అంశంపై రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తరగతులను బోధించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ,రాష్ట్ర నాయకులు బండి రమేష్ ,గుడవర్తి నాగేశ్వరరావు, ఎస్.కె మీరా, ప్రసాద్, జిల్లా నాయకులు మల్లెల సన్మంతా రావు, రచ్చ నరసింహారావు,యడవల్లి రమణారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు,బిక్కసాని గంగాధర్, అశోక్, మల్లెపల్లి గ్రామ సర్పంచ్ పి నాగేశ్వరరావు, రైతు సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూ పంచాయతీ లీడర్లు అరెస్ట్

**భూదాన్ భూమి కమిటీ సభ్యులమంటూ వసూళ్లకు పాల్పడిన పదిమంది సభ్యులు**

**భూ దందాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్ చేసిన పోలీసులు**

**రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేసిన ఏసీపీ గణేష్**



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల గ్రామంలోని భూదాన్ భూమి అక్రమించుకునేందుకు కీలక పాత్రదారుల ను పోలీసులు పట్టుకున్నారు. భూదాన్ భూమిని నిరుపేదలు అక్రమంగా అక్రమించుకుని గుడిసెల వేసుకునేందుకు ప్రయత్నం చేయగా, ఆ నిరుపేదలందర్ని సమీకరించి పట్టా భూములపైకి వచ్చే విధంగా జనసమీకరణ చేసి, పట్టాదారులను బెదిరింపులకు పాల్పడుతున్న కొందరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మంగళవారం ఖమ్మం నగరం లో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే భూదాన కమిటి సభ్యులమని చెప్పుకుంటూ..అమాయక పేద ప్రజల నుండి లక్షలాది రూపాయలు వసూళ్ళు చేసి ప్రవేటు పట్టా భూములను అక్రమించేలా ఉసిగొల్పుతూ.. మోసం చేస్తున్న ఐదుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ పీవీ గణేష్ తెలిపారు. ఈనెల 15 న ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గల ప్రవేటు భూములను ఆక్రమించి గుడిసెలు వేసి దురాక్రమణకు పాల్పడేలా ప్రోత్సహించిన 13 మందిపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులలోని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వెలుగుమట్ల ప్రాంతంలో నివాసం వుంటున్న నిందుతులు 1)కోప్పేర వెంకన్న 2) వాకబొయిన రాములు 3) బరిగెల జయమ్మ (4) బుడిగే రాములు (5) బాణాల లక్ష్మణా చారితో పాటు మరో 8 మంది ఒక ముఠాగా ఏర్పడి అయా ప్రాంతాలలోని ప్రవేటు భూమి పట్టాదారును బెదిరించి వారి నుండి లక్షల రూపాయలు డిమాండ్ చేసి సగం డబ్బులు తీసుకొని మిగిలిన డబ్బుల కోసం డిమాండ్ చేశారని, భూమి యాజమానులు ఇవ్వకపోవడంతో ఇదే అదునుగా భావించిన ఈ ముఠా సభ్యులు ఇళ్లు? లేని అమాయక పేద ప్రజలకు త్వరలోనే పట్టాలు ఇప్పిస్తామని నమ్మించి వారి నుండి 10 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూళ్ళు చేసి ప్రవేటు భూములను అక్రమించేలా ప్రోత్సహించారని తెలిపారు. నిందుతులపై భూముల దురాక్రమణకు యత్నించడం, పోలీసు విధులను అడ్డుకోవడం, మారణాయుధాలు కలిగి ఉండటం వంటి కారణాలతో నిందుతులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులో పరారీలో వున్న మరో ఎనిమిది మంది నిందుతుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందుతులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## బిఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాములు నాయక్

**ఏన్కూరు జులై 18 (విజయం న్యూస్)**

రైతులకు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఉచిత విద్యుత్ సరఫరాపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రైతు అవగాహన సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా,24 గంటలు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా అని మీరే. ఆలోచించి నిర్ణయించుకోవాలని రైతులను కోరారు. రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పేంతవరకు నిరసనలు, ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణ చేసే క్రమంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అడ్డుపడుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నాకు లాకావత్ గిరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలూ నాయక్ ,గార్ల ఒడ్డు దేవస్థానం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ భూక్య చందులాల్ నాయక్, మండల పార్టీ కార్యదర్శి సాయిలి నాగయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య శివ, ఎంపీటీసీలు చీరాల కృష్ణవేణి, లక్ష్మానాయక్, సర్పంచులు గుగ్గులోత్ ప్రసాద్, ఆరెం సుహాసిని, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు


### పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని బురద రాఘవాపురం, భద్రతండ, ఏన్కూరు కు చెందిన పలు పార్టీలకు చెందిన 120 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఖమ్మం జిల్లాకు వర్షం అలార్ట్

- ఉమ్మడి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- రెండు రోజులుగా కురుస్తున్న వానలు
- మరో మూడు రోజుల పాటు కురిసే అవకాశం ఉందన్న వాతావారణశాఖాధికారులు
- అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్
- గోదావరికి పెరుగుతున్న వరదపోటు.. నిండుకుండను తలపిస్తున్న పాలేరు జలాశయం





**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాలకు వర్షం అలార్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన దోరణి వల్ల వాయుగుండగా మారిన తుపాన్ స్థిరంగా ముందుకు మూవ్ అవుతున్న క్రమంలో ఉత్తరతెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. సుమారు 10 సెంటీ.మీటర్ల నుంచి 15 సెంటీ.మీటర్ల వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నయని తెలిపారు. ఐదు రోజుల పాటు ఈ వర్షాలు కొనసాగుతాయని, ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి ఓ మోస్తరు వర్షం కురుస్తుండగా.. కొన్ని రోజులుగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే రానున్న ఐదు రోజుల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇవాళ హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, జనగాం, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, అస్మానాబాదు, నిర్మల్, నిర్మల్ , ఆదిలాబాద్, జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రేపు కూడా హైదరాబాద్‌తో పాటు సిద్దిపేట, పెద్దపల్లి, కరీంనగర్, కామారెడ్డి, జనగాం, రాజన్న సిరిసిల్ల, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఈనెల 20 నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. 20వ తేదీన మంచిర్యాల, నిజామాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, ఖమ్మం, పెద్దపల్లి, జగిత్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. . 21న ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే 22న పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. నిన్న ములుగు జిల్లాలో 8.0, నిజామాబాద్ జిల్లాలో 7.7, ఆదిలాబాద్ జిల్లాలో 6.4, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6.2, నిర్మల్ జిల్లాలో 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది..

**ఖమ్మంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా భద్రాచలం,చర్ల, వెంకటాపురం,వాజెడు, మణుగూరు ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో ఇల్లందు, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు. సుమారు 10 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. దీంతో ఖమ్మం జిల్లా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి, చెరువులు, వాగుల్లోకి మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లోద్దని సూచించారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలోని గోదావరి నది ప్రవాహక, చిన్ననదుల సమీపంలో ఉన్న ముంపుప్రాంత ప్రజలందరు సురక్షీత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఇక ఆయా జిల్లాల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని అధికారులు సూచించారు.

**జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపలేకుండా వర్షం కురుస్తునే ఉంది. భారీ వర్షం కాకుండా సాధాహరణ వర్షం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పడుతోంది. కొన్ని చోట్ల సుమారు 3 సెం.మీటర్ల నుంచి 5 సె.మీటర్ల వర్షం పడింది. దీంతో రెండు రోజులు ప్రజలు ఇతర పనులు చేసుకునే అవకాశం లేకుండా పోయింది.

**పెరుగుతున్న గోదావరి నీటిమట్టం..**

గోదారమ్మ పరవళ్లు తొక్కుతుంది.. గంటగంటకు గోదావరి నది ప్రవాహం పెరుగుతూ వస్తోంది.. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గోదావరి నీటిమట్టం మరింత పెరుగుతుంది. మొన్నటి వరకు 9 అడుగుల వద్ద ఉన్న గోదావరి ప్రస్తుతం 13 అడుగులకు చేరింది. రాత్రికి 20.0 అడుగులకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక చర్ల మండలంలోని తాళిపేరు ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది. తాళిపేరుకు ఎగువ నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరుతుండటంతో క్రస్ గేట్లను ఎత్తి 9వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఇక పాలేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. మొన్నటి వరకు అడుగంటి డెడ్ స్టోరేజీకి చేరిన పాలేరు జలాశయం ప్రస్తుతం 18 అడుగులతో నిండుకుండను తలపిస్తుంది. అయితే అందులోకి వర్షపు నీరు రాలేదు కానీ, నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో జలాశయం నిండుకుండలా తునుగుతూ ఉంది. ఆ నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వాడతారని అధికారులు చెబుతున్నారు.

**అప్రమత్తంగా ఉండండి : భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్**

భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించినట్లు ఆమె తెలిపారు.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావొద్దని కలెక్టర్ సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో కలెక్టరేట్ లో ఏర్పాటు 08744-241950 కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని దాటే ప్రయత్నం చేయొద్దని ప్రమాదం పొంచి ఉన్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## ముందస్తు చర్యలు తీసుకోవాలి :కలెక్టర్ వి.పి.గౌతమ్

వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని, భారీ నుండి అతిభారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున జాగ్రత్తగా వుండి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డిపిఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ, పోలీస్ అధికారులతో కలెక్టర్ వర్ష పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం జిల్లాలోని సింగరేణి, కామేపల్లి మండలాల్లో 100 మి.మి. పైగా, రఘునాథపాలెం, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలాల్లో 60 నుండి 100 మి.మి. వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఉరుములు, పిడుగులతో ప్రాణ నష్టం జరుగుతున్నట్లు, వీటి నివారణకు దామిని (%ఝఎఅఅఅ%) యాప్ పై డౌన్లోడ్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. దామిని యాప్ తో పిడుగుల గురించి ముందస్తుగా తెలుసుకొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, పరిస్థితులను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇర్రిగేషన్ ఇంజనీర్లు సంబంధిత తహసిల్దార్లతో టచ్ లో వుండాలన్నారు. ఇర్రిగేషన్ ఏఇ లకు వారి వారి పరిధిలోని చెరువులు, కుంటలు, నీటి వనరులపై పూర్తి అవగాహన వుండాలన్నారు. వాగులు పొంగిపొర్లి కల్వర్టుల వద్ద ప్రవాహం అధికమైన చోట రాకపోకలు జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదానికి ఆస్కారం వున్న రహదారిని మూసివేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. ప్రమాదమున్న చెరువుల వద్ద ఇసుక బస్తాలు సిద్దం చేసుకోవాలన్నారు. వర్షంలో చేపలు పట్టుటకు వెళ్లకుండా చూడాలన్నారు. లోతట్టు ముంపు ప్రదేశాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రధాన కార్యస్తానంలోనే ఉంటూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



# పాలేరు ఎమ్మెల్యే కందాళ సొంత గ్రామంలో ఎసైన్డ్ భూములకు రక్షణ లేదా..?

**-బుర్ర ఉపేంద్ర సాహు, బిఎస్పి. జిల్లా అధ్యక్షులు**

(కూసుమంచి -విజయం న్యూస్)

పాలేరు అసెంబ్లీ, కూసుమంచి మండలం, రాజుపేటలో ఎస్. సి.ల ఎసైన్డ్ భూముల్లో మొక్కలు నాటడాన్ని నిరసిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో - ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ...పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి స్వగ్రామం రాజుపేట లో దశబ్దాలుగా ఎస్. సి. ల ఆదీనంలో ఉండి, పట్టాలు కలిగి ఉన్న ఎస్సైండ్ భూముల్లో, దౌర్జన్యంగా, రాజుపేట గ్రామ సెక్రటరీ మొక్కలు నాటించడం జరిగిందన్నారు. ఒక పక్క బంగారు తెలంగాణా అని చెప్పుకుంటున్న రాష్ట్రంలో ఎస్. సి. ల భూములలో ప్రభుత్వమే దౌర్జన్యంగా మొక్కలు నాటడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఎం. ఎల్. ఏ. కందాళ ఉపేందర్ రెడ్డి తన స్వగ్రామమైన




రాజుపేటలో ఇంత జరుగుతున్నా స్పందించడం లేదంటే ఎస్. సి.ల పైన, బహుజనులపైన, వారి సమస్యలపైన ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. రాజుపేట లో ఎస్. సి. ఏతరులు కూడా భూమిని సాగు చేసుకుంటున్నా కేవలం ఎస్. సి. ల భూములలోనే సర్వే చెయ్యడం, మొక్కలు నాటడం అంటే దీని వెనుక రాజకీయ కుట్రకోణం దాగి ఉందని అన్నారు. ఏ కుట్రలు చేసినా, కుట్రదారులకు అధికారులు, ఎం. ఎల్. ఏ. సహకరించినా బి. ఎస్. పి. భాధిత ఎసైండ్ భూముల రైతుల పక్షాన పోరాడుతుందని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు, ఎస్సి ల భూములు తిరిగి వారికి అప్పగించేంత వరకు బి. ఎస్. పి. పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా నాయకులు బి. ఉపేందర్, పల్లెపోగు విజయ్, జిల్లా మహిళా కన్వీనర్లు ఉప్పల మంజుల, బానోత్ రజిని, నాయకులు మట్టే నాగేశ్వరరావు, దారెల్లి రమేష్, బచ్చలకూరి శ్రీకాంత్, రమేష్, బాబూరావు, వెంకటేష్, బాలరాజు, రాజీవ్, కనకారావు, నాగరాజు, గోపి, పూలే, బాబూరావు, ముత్తమ్మ, యేసు, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందే..!

**న్యూఢిల్లీ /ఖమ్మం, జూలై 18 (విజయం న్యూస్):**

ఖమ్మం పార్లమెంటరీ నియోజక వర్గ ప్రజలకు, రైతులకు ఇబ్బందికరంగా,తీవ్ర నష్టదాయకంగా పరిణమించిన ప్రతిపాదిత డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు రాసిన రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రత్యామ్నా యంగా మోటమర్రి-విష్ణుపురం మార్గాన్ని ఎంచుకోవాలని నామ రైల్వే మంత్రికి సూచించారు. ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త బీజీ రైల్వే లైన్ వల్ల ఖమ్మం రూరల్ మండలం జాన్ బాద్ తండా, బోడా వీర తండా, దారేడు, గుండాల తండా, గుదూరుపాడు, ఎం. వెంకటాయపాలెం, అరేకోడు , అరేం పుల, బారుగూడెం, పొన్నెకల్, మద్దుల పల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ మండ లం లక్ష్మీగూడెం, మేడేపల్లి, ధనియా గూడెం, కట్టకూర్, నేలకొండ పల్లి మండలం అరేగూడెం, ఆచర్లగూ డెం, కోనాయిగూడెం, నేలకొండపల్లి, బోదు లబండ, పైనంపల్లి గ్రామాలు ప్రభావి తం అవుతున్నాయని అన్నారు, ఈ గ్రామాల మీదుగా ఈ కొత్త బీజీ రైల్వే లైన్ ప్రతిపాదించడం వల్ల కోట్ల విలు వైన భూములు, పేదల గృహాలు, రియ ల్ ఎస్టేట్ వెంచర్లు, ప్లాట్లు కోల్పోయి, ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైల్వే మంత్రికి తెలిపారు. గతంలో నాగార్జున సాగర్, జాతీయ రహదారు లు, ఇతర అవసరాలకు రైతులు తమ విలువైన భూములను జాతీయ ప్రయో జనాల రీత్యా త్యాగం చేశారని , మళ్లీ ఇప్పుడు అరకొరగా మిగిలిన భూము లు, విలువైన ప్లాట్లు , నివాస గృహాలు వదులుకోవడానికి సిద్ధంగా లేరని నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లారు. అందుకే ప్రతిపాదిత రైలు మార్గానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆయా గ్రామ పంచాయతీలు తీర్మానాలను, ఆమోదించారని, వాటితో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి స్వీకరించిన ప్రాతినిధ్యాలను కూడా ఈ లేఖతో జత చేసి,పరిశీలన కోసం పంపుతున్నట్లు నామ లేఖలో స్పష్టం చేశారు. ప్రభావిత గ్రామాలు, శివారు ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద వారని , వారంతా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ వాస్తవ పరిస్థితులు, కారణాల దృష్ట్యా ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ బీజీ రైలు మార్గం అలైన్మెంట్ ను మార్చి, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని నామ రైల్వే మంత్రికి వివరించారు.